ఆదర్శం.. సావిత్రిబాయి పూలే



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి, నిర్వాహకుడు మురళీకృష్ణ, తదితరులు

బంజారాహిల్స్/బోరబండ/ఎర్రగడ్డ/ఖైరతాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): విద్య అవసరాన్ని గుర్తించి మహిళా లోకానికి విద్యనందించిన గొప్ప ఆదర్శవంతురాలు సావిత్రిబాయి పూలే అని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం బంజారాహిల్స్ దేవరకొండబస్తీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ ఖైరతాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు దోరపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమాంర్, మీడియా ఇన్‌చార్జి జానకీరామ్, విష్ణుమూర్తి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. బోరబండ డివిజన్ ఎస్ఆర్‌టీనగర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి స్థానికులు నివాళులర్పించారు. అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ సమితి నాయకుడు పవనం శివశంకర్ మాట్లాడుతూ అంతరాలు లేకుండా అందరికీ అక్షరం అందాలని తపించిన స్త్రీ మూర్తి సావిత్రిబా యి పూలే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌసల్య, తులసిరామ్, నరసింహ, శ్రీరామ్, నారాయణరెడ్డి, ఓబుల్‌రెడ్డి, బాలరాజు, నారాయణ, శంకర్ పాల్గొన్నారు. బోరబండ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వనజ, ఉపాధ్యాయులు సరిత, సత్యవాణి, జేవీవీ ప్రతినిధులు చంద్రశేఖర్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయురాలు

ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బీఆర్ఎస్ పార్టీ, దళిత సంఘాల నాయకుడు గంటా మల్లేష్ కొనియాడారు. ఎర్రగడ్డ ఆనంద్‌నగర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మహ్మద్ సర్దార్, ఆర్‌కె.రాజు, బాలకృష్ణ, సురేష్, ప్రభాకర్, గంటా శ్రీనివాస్, రమేష్, చేతన్, మహావిష్ణు పాల్గొన్నారు. ఖైరతాబాద్‌లో అన్ని రాజకీయ పార్టీల నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్‌రాజ్, మహేష్‌యాదవ్, రాకేష్‌ముదిరాజ్, గంగాధర్‌యాదవ్, గజ్జెల ఆనంద్, సురేందర్, కుమార్, విశాల్‌బాబు, సచ్‌దేవ్, శ్రీనివాస్, రతన్, లక్ష్మణ్, శివ, కేశవ్, నర్సింగ్ పాల్గొన్నారు.



బోరబండ గురుకుల బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న సీనియర్ పాత్రికేయులు వనజ

ఆశయాల సాధన కోసం..

రాంనగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): స్త్రీలకు విద్య అందించేందుకు నడుం బిగించి స్త్రీ జనోద్ధరణకు సావిత్రిబాయిపూలే చేసిన సేవలు మరువలేనివని, ఆమె ఆశయాల సాధన కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పాటుపడుతూ మహిళలకు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తోందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీసీ జనజాగృతి సంస్థ అధ్యక్షుడు కె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళలకు విశిష్ట పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, గౌరవ అతిథులుగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.గౌతమ్‌రావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు అమలు చేసిన ఘనత బీజేపీదేనన్నారు. దేశంలోని అన్ని రంగాలలో మహిళలకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అనేక ముఖ్య శాఖలలో మహిళలకే బాధ్యత అప్పగించారని తెలిపారు. సావిత్రిబాయిపూలే ఆశయాల సాధన కోసం పని చేస్తున్న బీజేపీకి రాబోయే ఎన్నికల్లో మహిళలు మద్దతిచ్చి నరేంద్రమోదీని మూడోసారి గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీ వీ హనుమంతరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొల్పిన మహిళా విశ్వవిద్యాలయాలకు సావిత్రిబాయిపూలే పేరు పెట్టాలని కోరతానని తెలిపారు. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ..



నివాళులర్పిస్తున్న ఎస్ఆర్‌టీనగర్‌వాసులు

సావిత్రిబాయి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగానే కాకుండా సంఘసంస్కర్తగా, మానవ హక్కుల నేతగా ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ బీసీ జనజాగృతి అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. సావిత్రిబాయి చేసిన సేవలను గుర్తించి ఆమెకు భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాగపరిమళ, ఐలయ్య, ఎ.రమేష్, పి.రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.



7న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

● మహిళలందరికీ ఆహ్వానం

సనత్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రతి యేటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలు ఈ నెల 7న సనత్‌నగర్ జీహెచ్ఎంసీ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ఆసక్తి గల మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతికి రూ.3 వేలు ప్రదానం చేయనున్నారు. ఈ పోటీలో చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గుల రంగులు మహిళలు వెంట తెచ్చుకోవాలి. ఈ పోటీలకు ఆసక్తి గల వారు 9848320091, 9866305718లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసిన వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, తదితరులు

● బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



బంగారు పతకం అందుకుంటున్న రామస్వామి

వయస్సు 80.. జాతీయ స్థాయి పోటీల్లో మూడు పతకాలు

చిలకలగూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 80 ఏళ్ల వయసులో బంగారు పతకాలు సాధిస్తూ తన సత్తా చాటుతున్నాడు ఓ క్రీడాకారుడు. అల్వాల్‌కు చెందిన రామస్వామి హెచ్ఎంటీలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ఇటీవల డిసెంబర్ 30, 31న గచ్చిబౌలిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో 80-85 వయస్సు విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హమార్‌త్రోలలో మూడు బంగారు పతకాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు.



సైబర్ జాగరూకత దివస్‌లో భాగంగా సైఫాబాద్‌లోని ఎఫ్ఐటీజే కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

పోయిన సెల్‌ఫోన్ తిరిగి అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న పోలీసులు

యూసుఫ్‌గూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి పోలీసులు ఫోన్‌ను అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. బాలానగర్‌కు చెందిన వి.రాహుల్ గత నెలలో పనిమీద మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చాడు. ఆ సమయంలో తన సెల్‌ఫోన్ పోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా డిటెక్టివ్ కానిస్టేబుల్ గోపీకుమార్ కీలకంగా వ్యవహరించి ఫోన్ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా పలాసలో ఉన్నట్లు గుర్తించాడు. ఆ ఫోన్‌ను అక్కడి నుంచి తెప్పించారు. డిటెక్టివ్ ఎస్ఐ ఉదయ్, కానిస్టేబుల్ గోపీకుమార్‌లు బుధవారం బాధితుడికి అందజేశారు.

పార్ట్‌టైమ్ జాబ్ అంటూ నగదు స్వాహా

యూసుఫ్‌గూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైమ్ జాబ్ ద్వారా ప్రతీ రోజు ఆదాయం పొందవచ్చని మెసేజ్ పంపి స్పందించిన వ్యక్తి నుంచి నగదు స్వాహా చేశారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ యాదగిరినగర్ ప్రాంతంలో నివసించే మనోజ్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. డిసెంబర్ 12న అతడికి పార్ట్‌టైమ్ జాబ్ ద్వారా డబ్బు సంపాదించవచ్చని ఒక మెసేజ్ వచ్చింది. ఇందులో భాగంగా మొదటి టాస్క్‌కు రూ.12,500, అది పూర్తయ్యాక మళ్లీ రూ.12,500, తర్వాత రూ.23,235 నగదు ఆన్‌లైన్‌లో పంపాడు. కమీషన్ తిరిగి రాకపోవడంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారు కేసును మధురానగర్‌కు బదిలీ చేశారు.

ముద్ర లోన్ వచ్చిందంటూ మోసం

యూసుఫ్‌గూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ముద్ర లోన్ వచ్చిందంటూ ఇన్సూరెన్స్ పేరుతో నగదు స్వాహా చేశారు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్పీఆర్‌హిల్స్ బ్రహ్మశంకర్‌నగర్‌కు చెందిన లక్కోజు రవీంద్రచారి పూజారి. గత నెల 28న ముద్రలోన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాడు. ఆ మరుసటి రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఒక ఫోన్ వచ్చింది. మీరు ముద్ర లోన్ దరఖాస్తు చేశారు కదా మీ పాన్‌కార్డు, బ్యాంక్ పాసుపుస్తకం వాట్సాప్ చేయాలని కోరారు. అవి పంపిన తర్వాత మీకు రూ.2.5లక్షలు లోన్ మంజూరైందని ఇన్సూరెన్స్ కోసం రూ.3,715 పంపాలని చెప్పడంతో పంపాడు. ఆ తరువాత రూ.12వేలు, ఇంకోసారి రూ.17,499 పంపిన తరువాత మీ అకౌంట్‌లో లోన్ డబ్బులు పడతాయని చెప్పారు. కానీ డబ్బులు పడలేదు. మోసపోయానని తెలుసుకుని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

'ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు'

ఎర్రగడ్డ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎర్రగడ్డలోని హేమవతినగర్ కమ్యూనిటీహాల్లో ప్రజా సమస్యల అవగాహన వేదికలో ఆయన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చాలా బస్తీల్లో డ్రైనేజీ, మంచినీరు, రోడ్ల సమస్యలు ఉన్నాయని ప్రజలు చెప్పారు. ఓల్డ్ సుల్తాన్‌నగర్‌లోని చిన్న పరిశ్రమల ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని బస్తీ అధ్యక్షుడు బొట్టు విజయకుమార్ తెలిపారు. ఇక్కడ మందుబాబులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అల్లర్లు చేస్తుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రినగర్‌లో పవర్ మోటర్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి చెప్పడంతో తన సొంత నిధులు రూ.6 లక్షలతో పవర్ మోటర్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్లు తమ ఇష్టారాజ్యంగా డీజేలు పెట్టుకొని డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని ప్రజలు ఆరోపించారు. కొన్ని బస్తీల్లో మంచినీటి పైపులైన్లలో డ్రైనేజీ నీరు కలుస్తుండడం వల్ల కలుషితనీరు సరఫరా అవుతున్నాయని ప్రజలు చెప్పారు. కలుషితనీటి సమస్యను పరిష్కరిస్తానని వాటర్‌బోర్డు మేనేజర్ హరీష్‌శంకర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి లంకాల దీపక్‌రెడ్డి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఈదులకంటి రాజేష్, నాయకులు దర్శనం నాగేశ్వరరావు, పద్మ వీరపనేని, కుంబాల గంగరాజు, గూడూరి శ్రీధర్‌రెడ్డి, శివ ఇందిర, మహేష్, ఎస్ఎల్ దీపక్‌ముదిరాజ్, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీరాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

యూసుఫ్‌గూడ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలోని పురాతన వీరాంజనేయ ఆలయాన్ని ఇటీవల పునః ప్రతిష్ట చేసి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మండల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.గౌతమ్‌రావు, ఆలయ చైర్మన్ కె.సుదర్శన్‌రావు, అధ్యక్షుడు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, సభ్యులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, సి.కె.వేణు, బాలరాజ్, రామాంజనేయులు, నారాయణ, నాగరాజు, ఆలయ పూజారులు సంతోష్‌శర్మ, వేణు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పనిచేసే వారికి తగిన గుర్తింపు : చింతల

బంజారాహిల్స్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎంపికైన వీణారెడ్డి, కొత్త నీరజలను ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంత పరమైన పార్టీ అని పనిచేసే వారిని ఎప్పటికప్పుడు గుర్తించి వారిని ప్రోత్సహించేలా పదవులు అప్పగిస్తుందన్నారు. ఎక్కువ పనిచేసే వారికి పార్టీ పదవులతోపాటు ప్రభుత్వ పదవులు కూడా దక్కుతాయని తెలిపారు. అప్పగించిన బాధ్యతను పదవులు పొందిన వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వీణారెడ్డి, నీరజలను అభినందిస్తున్న చింతల

ఏఏఐ ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీ షురూ



క్రికెటర్లతో కరచాలనం చేస్తున్న జగన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ఆలిండియా ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు ప్రారంభించారు. ఈ నెల 7 వరకు జరగనున్న ఈ టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. బుధవారం సికింద్రాబాద్‌లోని ఏఓసీ క్రికెట్ మైదానంలో నార్త్ జోన్ వర్సెస్ సెంట్రల్ జోన్ మ్యాచ్‌ను టాస్ వేసి, జగన్ ప్రారంభించారు. దీనికి ముందు ఆయన మాట్లాడుతూ అత్యంత ఒత్తిడితో కూడిన ఉద్యోగం చేస్తూ సరదాగా కాకుండా క్రికెట్‌ను ఇంత ప్రొఫెషనల్‌గా ఆడుతుండడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ఉప్పల్ స్టేడియం నెట్స్‌లో మీరంతా ప్రాక్టీస్ చేస్తుంటే చూశానని, క్రికెట్‌పై మీకున్న అంకితభావం చూస్తుంటే ముచ్చట వేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏఏఐ ఈడీ ఎస్.స్వామినాథన్, ఏఏఐ ట్రేడ్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఎస్ఆర్ సంతానం, తదితరులు పాల్గొన్నారు.

6న మాస్టర్ గేమ్స్ చాంపియన్‌షిప్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర మాస్టర్ గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీలను ఈ నెల 6వ తేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా స్టేడియంలో నిర్వహించనున్నారు. బుధవారం మాస్టర్స్ గేమ్స్ సంఘం ప్రతినిధులు వై.రామారావు, భాస్కర్‌రావు ఈ పోటీల టీషర్ట్స్‌ను ఆవిష్కరించారు. 100, 200, 400 మీటర్ల పరుగు పోటీలు, షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, జావెలిన్ త్రోలో పురుషులు, మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహించనున్నారు.



మాస్టర్ గేమ్స్ టీషర్ట్స్ ఆవిష్కరిస్తున్న ఆ సంఘం ప్రతినిధులు



అయోధ్య అంక్షితల ఊరేగింపులో భక్తులు

అయోధ్య అక్షింతల ఊరేగింపు

సనత్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ టీకేగూడలో అయోధ్య అక్షింతల ఊరేగింపు బుధవారం నిర్వహించారు. టీకేగూడ కాలనీ రోడ్లలో పెద్దఎత్తున శ్రీరామ నామస్మరణతో 'నగర సంకీర్తన' చేశారు. బాలరాముడి విగ్రహం గర్భగుడిలో ప్రతిష్ఠించే జనవరి 22న అందరూ ఇంటి ఎదుట ఐదు దీపాలు వెలిగించి దీపావళి పండుగలా జరుపుకోవాలని కోరారు. ఈ నెల 15 వరకు గడప గడపకూ అక్షింతల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. ఆకుల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామభక్తులు లింగంపల్లి నర్సింగరావు, సత్యనారాయణ, బాలనరసింహ, విద్యాధర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, ఉమా, శ్రీనివాసరావు, రమేష్, కుషల్, అశ్విని, రమణ పాల్గొన్నారు.



సీపీఆర్, ప్రాథమిక చికిత్స గురించి సిబ్బందికి సూచిస్తున్న బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య

సీపీఆర్, ప్రాథమిక చికిత్సపై అవగాహన

బంజారాహిల్స్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల బారిన పడినవారికి సీపీఆర్, ప్రాథమిక చికిత్సను సకాలంలో అందిస్తే ప్రాణాపాయం తప్పుతుందని బంజారాహిల్స్ ఏసీపీ సుబ్బయ్య అన్నారు. లేక్ వ్యూ బంజారా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సిబ్బందికి ప్రాథమిక చికిత్సపై కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మౌజ్ అర్హా అవగాహన కల్పించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు పోలీసులు తగిన సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న చెన్నారెడ్డి, శోభారెడ్డి, తదితరులు

ఆపన్నులను ఆదుకోవాలి

ఎర్రగడ్డ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కనీస సదుపాయాలు లేక ఎంతోమంది అనేక కష్టాలు పడుతుంటారని, అలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని గూడూరి ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి అన్నారు. బుధవారం ఎర్రగడ్డలోని రాయల్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్లో గూడూరి ఫౌండేషన్, స్నేహితం ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టుల సభ్యులు గూడూరి విజయలక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, రాధాకృష్ణ, పెద్దూరి వెంకటదాసు, సాయిమారుతి, సాయితేజ, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలి

జీడిమెట్ల, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట విద్యుత్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు వివిధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. సబ్‌స్టేషన్‌లో విలువైన ప్రభుత్వ ఆస్తులను ఏఈ అమ్ముకున్నారని ఆరోపించారు. మహిళా కార్మికులతో అసభ్యకరంగా మాట్లాడుతూ, దూషిస్తున్నారని, విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నాకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి జి. ఐలయ్య సంఘీభావం తెలిపారు. ఎండీ షౌకత్‌పాషా, రాజ్‌కుమార్, జగన్, అనిల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలం కాపాడాలంటూ ఆందోళన

పేట్‌బషీరాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవాడలో పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఐలా కార్యాలయ సమీపంలో పార్కు స్థలం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, మాజీ కౌన్సిలర్ నరస్సయ్య మాట్లాడుతూ.. గాంధీనగర్ పారిశ్రామికవాడ ఏర్పాటు చేసినప్పుడు పార్కు, వాటర్‌ట్యాంక్, పోస్టాఫీసు, బ్యాంక్‌ల కోసం స్థలాలు కేటాయించారు. అధికారులు ఆ స్థలాలను ఇతరులకు కేటాయించారని, వాటర్ ట్యాంక్ స్థలాన్ని అయినా కాపాడి ప్రజలు, కార్మికుల సౌకర్యార్థం భవనం నిర్మించాలని కోరారు. ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు సంతోష్, యాకుబ్, చందూ, ఇమామ్, బాల్‌రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం, అన్నదానం

మియాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరామదూత ట్రస్టు నిర్వాహకులు జేపీఎన్‌నగర్‌లోని విశ్వనాథగార్డెన్‌లో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వలంటీర్లు పాల్గొన్నారు.



సావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, నిర్వాహకులు మురళీకృష్ణ, తదితరులు

స్త్రీ జనోద్ధరణకు సావిత్రిబాయి సేవలు మరువలేనివి

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- మహిళా వర్సిటీలకు సావిత్రిబాయి పేరు పెట్టేందుకు కృషి చేస్తా: మాజీ ఎంపీ హనుమంతరావు

రాంనగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): స్త్రీలకు విద్య అందించేందుకు నడుం బిగించి స్త్రీ జనోద్ధరణకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని, ఆమె ఆశయాల సాధన కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పాటుపడుతూ మహిళలకు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా అవకాశాలు కల్పిస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీసీ జనజాగృతి సంస్థ అధ్యక్షుడు కె.మురళీ కృష్ణ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళలకు విశిష్ఠ పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, గౌరవ అతిథులుగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతమ్‌రావు, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు అమలు చేసిన ఘనత బీజేపీదేనన్నారు. దేశంలోని అన్ని రంగాలలో మహిళలకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అనేక ముఖ్య శాఖలలో మహిళలకే బాధ్యత అప్పగించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం పని చేస్తున్న బీజేపీకి రాబోయే ఎన్నికల్లో మహిళలు మద్దతిచ్చి నరేంద్ర మోదీని మూడోసారి గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొల్పిన మహిళా విశ్వవిద్యాలయాలకు సావిత్రిబాయి పూలే పేరు పెట్టాలని కోరతానని తెలిపారు. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ.. సావిత్రిబాయి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగానే కాకుండా సంఘసంస్కర్తగా, మానవ హక్కుల నేతగా ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ బీసీ జనజాగృతి అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. సావిత్రిబాయి చేసిన సేవలను గుర్తించి ఆమెకు భారతరత్న ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాగపరిమళ, ఐలయ్య, ఎ.రమేష్, పి.రమేష్, సుధాకర్ పాల్గొన్నారు.



నామాలగుండు చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, తదితరులు



పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డప్పు మల్లికార్జున, నాయకులు

సావిత్రిబాయికి ఘన నివాళి

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాలికల చదువు కోసం ఆమె చేసిన కృషిని పలువురు కొనియాడారు.

\- బౌద్ధనగర్/అడ్డగుట్ట/తిరుమలగిరి, జనవరి 3(ఆంధ్రజ్యోతి)



అడ్డగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎం.వీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ సువర్ణ, విద్యార్థులు



బొల్లారం జీపీఎస్ పైయోనీర్ బజార్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వేషధారణలో చిన్నారులు



అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్, ఆశా వర్కర్లు



తుకారాంగేట్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పిస్తున్న డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులికల్పన, తదితరులు

సుష్మ ధర్మకు ఓయూ డాక్టరేట్



తార్నాక, జనవరి 3(ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లాకు చెందిన సుష్మ ధర్మ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను పొందారు. ఓయూ తెలుగు విభాగంలో డా. కాకునూరి సూర్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో సిద్దిపేట జిల్లా సాహిత్యం - ఒక పరిశీలన అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను డాక్టరేట్ పట్టాను పొందినట్లు బుధవారం ఆమె తెలిపారు. సుష్మ ధర్మకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఓయూ ప్రొఫెసర్లు, ప్రముఖ సాహితీ వేత్తలు ప్రత్యేకంగా అభినందించారు. సుష్మ ప్రస్తుతం మహబూబాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ విమెన్స్ డిగ్రీ కాలేజీలో తెలుగు శాఖధిపతిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశోధనల్లో తనకు వెన్నుదన్నుగా నిలబడిన తన భర్త డా. ఎ.వెంకట్రాంరెడ్డి ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు.

80 ఏళ్ల వయస్సులో మూడు జాతీయ పతకాలు



బంగారు పతకం అందుకుంటున్న రామస్వామి

చిలకలగూడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): 80 ఏళ్ల వయసులో బంగారు పతకాలు సాధిస్తూ తన సత్తా చాటుతున్నాడు ఓ క్రీడాకారుడు. అల్వాల్‌కు చెందిన రామస్వామి హెచ్‌ఎంటీలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు. ఇటీవల డిసెంబర్ 30, 31న గచ్చిబౌలిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల్లో 80-85 వయస్సు విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హమార్‌త్రోలలో మూడు బంగారు పతకాలు సాధించి ఆదర్శంగా నిలిచారు.

ఏఏఐ ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీ షురూ



క్రికెటర్లతో కరచాలనం చేస్తున్న జగన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) ఆలిండియా ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. ఈ నెల 7 వరకు జరగనున్న ఈ టోర్నీలో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. బుధవారం సికింద్రాబాద్‌లోని ఏఓసీ క్రికెట్ మైదానంలో నార్త్ జోన్ వర్సెస్ సెంట్రల్ జోన్ మ్యాచ్‌ను టాస్ వేసి, జగన్ ప్రారంభించారు. దీనికి ముందు ఆయన మాట్లాడుతూ అత్యంత ఒత్తిడితో కూడిన ఉద్యోగం చేస్తూ సరదాగా కాకుండా క్రికెట్‌ను ఇంత ప్రొఫెషనల్‌గా ఆడుతుండడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. ఉప్పల్ స్టేడియం నెట్స్‌లో మీరంతా ప్రాక్టీస్ చేస్తుంటే చూశానని, క్రికెట్‌పై మీకున్న అంకితభావం చూస్తుంటే ముచ్చట వేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏఏఐ ఈడీ ఎస్.స్వామినాథన్, ఏఏఐ ట్రేడ్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఎస్ఆర్ సంతానం, తదితరులు పాల్గొన్నారు.

6న మాస్టర్ గేమ్స్ చాంపియన్‌షిప్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర మాస్టర్ గేమ్స్ చాంపియన్‌షిప్ పోటీలను ఈ నెల 6వ తేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా స్టేడియంలో నిర్వహించనున్నారు. బుధవారం మాస్టర్స్ గేమ్స్ సంఘం ప్రతినిధులు వై.రామారావు, భాస్కర్‌రావు ఈ పోటీల టీషర్ట్‌ను ఆవిష్కరించారు. 100, 200, 400 మీటర్ల పరుగు పోటీలు, షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, జావెలిన్ త్రోలో పురుషులు, మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహించనున్నారు.

క్రీడాస్ఫూర్తితో ఆడాలి : శ్రీకాంత్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీకాంత్, చాముండేశ్వరినాథ్, తదితరులు

చిలకలగూడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ సూచించారు. సికింద్రాబాద్, ఆర్ఆర్‌సీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో యోనెక్స్ సన్ రైస్ ఆల్ ఇండియా జూనియర్ అండర్-19 ర్యాంకింగ్ చాంపియన్ షిప్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాట్ ఉపాధ్యక్షుడు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు చాముండేశ్వరినాథ్, మెదక్ జిల్లా చైర్మన్ పి.సి.ఎస్.రావు, ఆర్ఆర్‌డీబీఏ వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెండ్ల శ్రీనివాస్, వంశీధర్, వికాస్ హర్ష, పి.వి.ఎల్. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో మొక్కులు చెల్లించిన నాయకులు



మేడారంలో బంగారంతో సంజీవ్ ముదిరాజ్, తదితరులు

బౌద్ధనగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తీగుళ్ల పద్మారావుగౌడ్ హ్యాట్రిక్ విజయం సాధించటంతో బౌద్ధనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సమక్క, సారక్క జాతర మాజీ ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ పి.సంజీవ్ ముదిరాజ్ కలిసి మేడారంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నికల్లో పద్మారావుగౌడ్ మూడోసారి గెలిస్తే నిలువెత్తు బంగారాన్ని చెల్లిస్తానని మొక్కుకున్నానని సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శైలేందర్, సంకీర్తన ముదిరాజ్, అజయ్, ప్రధానపూజారి కాకా సారయ్య, కాకా కిరణ్, పూజారి సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

'పని ప్రదేశాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలి'

చిలకలగూడ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, అకౌంట్స్ విభాగం పని ప్రదేశాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ ఎ.వెంకట్ రెడ్డిని మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. శంకర్రావు కోరారు. ఈ మేరకు రైల్‌నిలయంలో ఆయనను కలిసి అకౌంట్స్ విభాగంలో సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరారు. యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.శ్రీనివాస్, చింతకుంట రామకృష్ణ, ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన ఐదుగురికి జైలు

రెజిమెంటల్‌బజార్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): యువకుడిపై దాడి చేసిన ఐదుగురికి సికింద్రాబాద్ 13వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వారం రోజులు జైలు శిక్ష విధించారు. క్యాటరింగ్ పనిచేసే సందీప్ బుధవారం పని ముగించుకుని స్నేహితుడితో రాణిగంజ్‌లో ఉండే బీసీ హాస్టల్‌కు వెళ్తుండగా ఐదుగురు గుర్తుతెలియని యువకులు మద్యం మత్తులో గొడవకుదిగి దాడి చేశారు. బాధితుడు మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దాడి చేసిన రాణిగంజ్‌కు చెందిన అలీమ్, సత్యం కుమార్, సుమన్ కుమార్, నీరజ్ కుమార్, శివం మిశ్రాగా గుర్తించి మెజిస్ట్రేట్ ముందు హాజర్ పరచగా వారం రోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధురాలి మృతదేహం స్వాధీనం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహాన్ని రైల్వే పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ప్లాట్ ఫాం నెంబరు 8,9 మధ్య రైల్వే బ్రిడ్జి కింద గుర్తుతెలియని వృద్ధురాలు(75) చనిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతురాలు ఒంటిపై నీలం రంగు జాకెట్, స్కై బ్లూ రంగు లంగ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

● క్యాలెండర్ ఆవిష్కరణ



సికింద్రాబాద్ సీడబ్ల్యూఈ ఆఫీస్ ఆవరణలో ఎస్సీ, ఎస్టీ మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ సెల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీడబ్ల్యూఈఎం రాములు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, ఎస్సీ, ఎస్టీ యూనియన్ అధ్యక్షుడు యాదగిరి, జనరల్ సెక్రటరీ ఉమామహేష్, కోశాధికారి విజయ్‌కుమార్, చలమయ్య, తిరుమలరావు, హరికృష్ణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

\- బోయినపల్లి, జనవరి 3(ఆంధ్రజ్యోతి)

● మంత్రిని కలిసిన టీపీసీసీ కార్యదర్శి



మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వారాసిగూడకు చెందిన టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ వాహిదద్దీన్ తదితరులు

\- బౌద్ధనగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

● జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను..



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి బుధవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

\- తార్నాక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

● గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను..



నూతన సంవత్సరం సందర్భంగా గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావును గాంధీ ఆస్పత్రి మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జ్యోతిలక్ష్మితో పాటు వైద్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

\- అడ్డగుట్ట జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

● సైబర్ నేరాలపై అవగాహన



సైబర్ జాగరూకత దివస్‌లో భాగంగా సైఫాబాద్‌లోని ఎఫ్ ఐటీజేఈఈ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తున్న పోలీసులు

\- హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

● సత్కారం



18 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ ఆలయంలో గురుస్వామి ప్రభుగుప్తాను సత్కరిస్తున్న నాయకులు గౌడ్ శ్రీను, కిరణ్, జలంధర్‌రెడ్డి, సాయిబాబా, రమేష్, నాని తదితరులు

\- బౌద్ధనగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

కాలనీలు, బస్తీల్లో సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే లాస్య నందిత



మధుకర్‌నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లాస్య నందిత

సికింద్రాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఇందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అన్నారు. కంటోన్మెంట్ ముఖ్యకార్యనిర్వహణాధికారి డి.మధుకర్ నాయక్‌ను ఆమె బుధవారం కలిశారు. కంటోన్మెంట్ బోర్డులోని 8 వార్డుల్లో తాను ఇటీవల పర్యటించిన సందర్భంగా తెలుసుకున్న సమస్యలను, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను మధుకర్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.

అభయహస్తం కేంద్రంలో..

మారేడ్‌పల్లి జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఈస్ట్ మారేడ్‌పల్లి వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.లాస్య నందిత బుధవారం సందర్శించారు. అధికారులు దరఖాస్తులను తీసుకుంటున్న తీరును పరిశీలించారు. అవసరమైన వారికి ఎమ్మెల్యే రేషన్ కార్డు ఫామ్‌లను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సతీష్ గుప్తా, శ్రీహరి తదితరులు ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై అయోమయం : తలసాని



దరఖాస్తు కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీలకు సంబంధించి తీసుకుంటున్న దరఖాస్తులకు సంబంధించిన అర్హులను ఎప్పటిలోగా ఎంపిక చేస్తారనే విషయంలో సరైన స్పష్టత లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో గల చుట్టాలబస్తీ, నల్లగుట్టలలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చుట్టాల బస్తీలోని ఆరు గార్యంటీల దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి అధికారులు, దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పింది కానీ, ఎప్పటి వరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి ప్రజల్లోని అయోమయాన్ని తొలగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ బేగంపేట్ డీసీ శంకరయ్య, వాటర్ వర్క్స్ డీజీఎం శశాంక్, సురేష్, మాజీ కార్పొరేటర్లు అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, కొలికె కిరణ్మయి కిషోర్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నర్సింగం సతీష్, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కీస్ బ్లాక్ కేంద్రం వద్ద క్యూలో మహిళలు



ప్రజాపాలన కేంద్రం వద్ద దరఖాస్తుదారులకు సహకారం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాపాలనలో 5వ రోజు అదే జోరు

- ఉదయం నుంచే క్యూలు



కంటోన్మెంట్‌లోని కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు వెన్నెల

\- సికింద్రాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

పద్మారావునగర్, జనవరి, 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు సంబంధించి గత ఐదు రోజులుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ దరఖాస్తు స్వీకరణ కేంద్రాల వద్ద క్యూలు మాత్రం తగ్గడం లేదు. బన్సిలాల్‌పేట్ డివిజన్ పరిధిలో బోయగుడాలో కీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీ హాలు, వెంకటాపురం కాలనీలోని తుంగభద్ర కమ్యూనిటీ హాలు, చాచానెహ్రూనగర్ కమ్యూనిటీ హాలు, క్రిష్ణానగరలోని ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాళ్లలో ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా పురుషులు, మహిళలకు ప్రత్యేక కౌంటర్లు, వృద్ధులు, నడవలేని వారి కోసం వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. అభయ హస్తం దరఖాస్తుతో పాటుగా రేషన్ కార్డు లేనివారి నుంచి ప్రత్యేక దరఖాస్తులు తీసుకొంటున్నారు. కలర్, బ్లాక్ అండ్ వైట్ జీరాక్స్ ఫారాలను సైతం స్వీకరిస్తున్నారు. కేంద్రాల బయట ఏయే కేంద్రలో ఏయే ప్రాంతాలకు చెందిన దరఖాస్తులను ఏయే తేదీలలో తీసుకొంటున్నారో వివరాలను, కేంద్రం తెరచి ఉండే సమయాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బుధవారం ఒక్కరోజే సీసీ నగర్‌లో741, కీస్ కమ్యూనిటీ హాలులో 687, తుంగభద్ర కేంద్రలో 246, ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాలులో 424 దరకాస్తు ఫారాలు అందాయని కేంద్ర ఇన్‌చార్జిలు తెలిపారు.